

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఫారము -5-ఎ
భూసేకరణ చట్టము, సెక్షన్ 6 క్రింద డ్రాఫ్టు డిక్లరేషన్
భూసేకరణ చట్టము సెక్షన్ (6) క్రింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
...యేమనగా క్రింది షెడ్యులులో నిర్దేశింపబడి, ఎ.7-37 కొలతలు
...దేవపూర్ గ్రామము మరియు మండలములో నెలకొని యుండి
...కొంచెము ఎక్కువ లేక తక్కువ భూములు, ఒక ప్రజాప్రయోజనము
...అనగా, 'ఇందిరమ్మ' కార్యక్రమము III వదశ క్రింద, బలహీన వర్గము...
...స్థలములు సమకూర్చుట కొరకు అవసరమై యున్నవి.
మరియు (7) క్రింద, రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని చట్టము క్రింద
...విధులు నిర్వర్తించుటకు నియమించబడినాడు మరియు పైన తెలిపిన
...సేకరించుటకు ఉత్తర్వుగైకొనుటకు ఆదేశింపబడినాడు. చట్టము యొక్క
...(17) ఉపసెక్షన్లు (1)/(2) క్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు తదుపరి
...కించనదేమనగా చట్టముయొక్క సెక్షన్ 9(1)లో తెలిపినట్టి నోటీసు
...కరింపబడిన తేది నుండి (15)రోజుల సమయం గడిచినప్పుడు
...ములయొక్క స్వాధీనముగైకొనబడవలయును. భూముల యొక్క ఒక
...రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని కార్యాలయములో ఉంచబడిన
...కార్యాలయపనివేళలో ఎప్పుడైనను తనిఖీచేసుకొనబవచ్చును.
షెడ్యూల్
గ్రామము: మహదేవ్‌పూర్, మండలము: మహదేవ్‌పూర్ జిల్లా: కరీంనగర్

| ... | సర్వే నెం. | పట్టాదార్లు/ అనుభవదార్ల పేర్లు | స్వాధీనము క్రింద గల విస్తీర్ణ... |
|---|---|---|---|


# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

మంగళవారం 26, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :250 | పేజీలు :06




6

## బొగ్గు, ఇసుక లారీలపై డీఎస్పీ ఫోకస్

- కాటారంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష
- ఫలిస్తున్న 'అక్షరదర్బార్' కథనాలు

## మహదేవపూర్‌లో బట్టికొట్టు భాగోతం!

03

- మహదేవపూర్లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- ప్రభుత్వ భూముల్ని కబ్జా చేస్తున్న బడాబాబులు
- దర్గాగా రెండెకరాల భూమి కబ్జా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ యంత్రాంగం
- కబ్జా వాస్తమేనని ఒప్పుకుంటున్న అధికారులు
- చర్యలు తీసుకోవడంలో జాప్యం

మహదేవపూర్ మండలకేంద్రంలోని సర్వే నంబర్ 463లో కొందరు అక్రమార్కులు రాజ్యమేలుతున్నారు. తమ పలుకుబడిని ఉపయోగించి ఇష్టం వచ్చినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి హల్చల్ చేస్తున్నారు. ఎవరైనా అడ్డొస్తేనా ఓ వర్గం లోని వ్యక్తులని ముందుంచి ఆ వ్యక్తులని బలి చేస్తున్నారు. మహదేవపూర్ అనేది గతంలో పాత తాలుకగా పిలువబడిన సబ్డివిజన్ కేంద్రం కాగా మహదేవపూర్, కాటారం, మహాముత్తారం,మల్హర్ మండలాల పాలనయంత్రాంగమనేది మహదేవపూర్లోనే కొనసాగింది. గిరిజన సహకార సంస్థ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, సీడిపీవో, ఎస్టీవో వంటి సబ్ డివిజన్ కార్యాలయాలు ఇప్పటికీ మహదేవపూర్లోనే కొనసాగుతున్నాయి. —అక్షర దర్బార్, కాటారం





## సారథి రావాలె!

2

ఈనెల 29న దీక్షాదివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గులాబీ పార్టీ సిద్ధమైంది. తెలంగాణ సమాజాన్ని ఐక్యంచేసిన సందర్భాన్ని స్మరించుకుంటూనే.. ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేందుకు ప్రయత్నిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి జరుపుకుంటున్న వేడుకలు కావడంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. కార్యక్రమాల నిర్వహణ కోసం వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్... 33 జిల్లాలకు సీనియర్ నాయకులను ఇన్‌చార్జులుగా నియమించారు. ఇవాళ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇన్‌చార్జులు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కాగా.. తెలంగాణ ఉద్యమానికి, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న వరంగల్ జిల్లాలో పార్టీకి సారథి లేకుండానే కార్యక్రమాలు జరుపుతుండటం చర్చనీయాంశమైంది. గతంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్లమెంట్ ఎన్నికలకు ముందు పార్టీని వీడారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష పీఠం ఖాళీగా ఉంది. దీంతో కార్యకర్తలను ముందుకు నడిపే నాయకుడు కరువయ్యారు. పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయింది. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడి రేసులో పలువురి పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ నియామకం చేపట్టకపోవడం చర్చనీయమైంది.

— అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- తొమ్మిది నెలలుగా వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం ఖాళీ..
- వర్ధన్నపేట నియోజకవర్గానికి ఇన్‌చార్జి కరువు..
- పార్టీ కార్యాలయానికి మోక్షంలేదు
- గత మార్చిలో అరూరి రమేశ్ రాజీనామా..
- జిల్లా అధ్యక్షుడు లేక గులాబీ శ్రేణుల నారాజ్..
- 29న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా దీక్షాదివస్..
- 33 జిల్లాల్లో నేడు సన్నాహక సమావేశాలు..
- బాస్ లేకుండానే ఓరుగల్లు జిల్లాలో కార్యక్రమాలు
- స్థానిక ఎన్నికల్లో ఎఫెక్ట్ తప్పదా అంటూ కేడర్ ఆందోళన

## ముగ్గురు ఎస్పీలు 30 మంది ఏఎస్పీల బదిలీ

- భూపాలపల్లి ఏఎస్పీగా కిషన్
- వరంగల్ క్రైమ్స్ అదనపు డీసీపీగా ప్రభాకర్ రావు

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రభుత్వం ముగ్గురు ఎస్పీలు, 30 మంది అదనపు ఎస్పీలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది . నాగలక్ష్మి, పుష్ప, డాక్టర్ లావణ్య నాయక్ జాదవ్ బదిలీ అయిన ఎస్పీల్లో ఉన్నారు. 30 మంది ఏఎస్పీల్లో ప్రస్తుతం భూపాలపల్లి ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న బోనాల కిషన్ ఇక్కడే అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమితులయ్యారు. ఆసిపాబాద్ జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న ఆర్ ప్రభాకర్ రావు వరంగల్ అడిషనల్ డీసీపీ (ఆపరేషన్ అండ్ క్రైమ్స్) గా నియమితులయ్యారు.

## తిష్ట వేశారు!

ఏండ్ల తరబడి డిప్యూటేషన్ పై పనిచేస్తున్న సిబ్బంది

- యథేచ్ఛగా సింగరేణి భూముల ఆక్రమణ...
- మూడు నెలల కంటే ఎక్కువ సమయం కొనసాగించడం సంస్థ నిబంధనలకు విరుద్ధం
- డిప్యూటేషన్ పై సంవత్సరాలుగా ఒకేచోట కొనసాగుతున్న వైనం
- భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిబంధనలు బేఖాతర్

6

మంగళవారం
26.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

# సారథి రావాలె!

- తొమ్మిది నెలలుగా వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్ష పీఠం ఖాళీ..
- వర్ధన్నపేట నియోజకవర్గానికి ఇన్‌చార్జి కరువు..
- పార్టీ కార్యాలయానికి మోక్షంలేదు
- గత మార్చిలో అరూరి రమేశ్ రాజీనామా..
- జిల్లా అధ్యక్షుడు లేక గులాబీ శ్రేణుల నారాజ్..
- 29న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా దీక్షాదివస్..
- 33 జిల్లాల్లో నేడు సన్నాహక సమావేశాలు..
- బాస్ లేకుండానే ఓరుగల్లు జిల్లాలో కార్యక్రమాలు
- స్థానిక ఎన్నికల్లో ఎఫెక్ట్ తప్పదా అంటూ కేడర్ ఆందోళన

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి :
ఈనెల 29న దీక్షాదివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గులాబీ పార్టీ సిద్ధమైంది. తెలంగాణ సమాజాన్ని ఐక్యంచేసిన సందర్భాన్ని స్మరించుకుంటూనే.. ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేందుకు ప్రయత్నిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి జరుపుకుంటున్న వేడుకలు కావడంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. కార్యక్రమాల నిర్వహణ కోసం వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్... 33 జిల్లాలకు సీనియర్ నాయకులను ఇన్‌చార్జులుగా నియమించారు. ఇవాళ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇన్‌చార్జులు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కాగా.. తెలంగాణ ఉద్యమానికి, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న వరంగల్ జిల్లాలో పార్టీకి సారథి లేకుండానే కార్యక్రమాలు జరుపుతుండటం చర్చనీయాంశమైంది. గతంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్లమెంట్ ఎన్నికలకు ముందు పార్టీని వీడారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష పీఠం ఖాళీగా ఉంది. దీంతో కార్యకర్తలను ముందుకు నడిపే నాయకుడు కరువయ్యారు. పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన్నప్పటికీ ఫలితం లేకపోయింది. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడి రేసులో పలువురి పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ నియామకం చేపట్టకపోవడం చర్చనీయమైంది.

**- తొమ్మిది నెలలుగా ఖాళీ..**

పార్లమెంట్ ఎన్నికలకు ముందు మార్చి నెలలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉన్న అరూరి రమేశ్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి వరంగల్ ఎంపీగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. అయితే.. అప్పటి నుంచి సుమారు తొమ్మిది నెలలుగా వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిని అధిష్టానం ఎంపిక చేయలేదు. అంతేగాక.. వర్ధన్నపేట నియోజకవర్గానికి ఇన్‌చార్జిని కూడా నియమించలేదు. ఈక్రమంలోనే వర్ధన్నపేటలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సైతం గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో నియోజకవర్గంలో పార్టీని నడిపే నాయకుడు లేకుండాపోయారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావే వర్ధన్నపేట నియోజకర్గ పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాకు అధ్యక్షుడు లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు శ్రేణులను సమాయత్తం చేసే సారథి కరవయ్యారనే చర్చ పార్టీలో జరుగుతోంది. మరోపక్క త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటంతో అప్పటి వరకైనా వరంగల్ జిల్లాకు కొత్త అధ్యక్షుడిని నియమిస్తారా..? లేదా..? అన్న సందిగ్ధత నెలకొంది. దిశానిర్దేశం చేసే బాస్ లేకుండా బరిలోకి దిగడం ఎలా అంటూ క్యాడర్ మదనపడుతున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.

**- పార్టీ ఆఫీస్ లేదు..**

రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాలు ఉండగా వరంగల్‌లో మాత్రం ఇప్పటి వరకు సొంత భవనంలేదు. పార్టీ కోరిక మేరకు ప్రభుత్వం జిల్లా పార్టీ ఆఫీస్ కోసం వరంగల్ ఖమ్మం రోడ్డు లో ఆర్టీసీ జంక్షన్ సమీపాన ఏడాది క్రితం స్థలం కేటాయించగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఇక్కడ జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఆ తర్వాత వివిధ కారణాలతో ఈ ఆఫీసు నిర్మాణ పనులు మొదలు కాలేదు. కొంతకాలం తర్వాత ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలు వెలిశాయనే ఫిర్యాదులతో అధికారులు కూల్చివేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ జిల్లాలో కార్యాలయం లేకుండా పోయింది. ప్రస్తుతం దీక్షా దివస్‌ను అన్ని జిల్లాల పార్టీ కార్యాలయాల్లో ఘనంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. అయితే కీలకమైన వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం లేకపోవడం గమనార్హం. పార్టీకి జిల్లా సారథి ఉంటే పార్టీ ఆఫీస్ పూర్తయ్యేదన్న చర్చ జరుగుతోంది.

**- ముఖ్య నాయకులతో ముత్తిరెడ్డి భేటీ..**

ఈనెల 29న దీక్షాదివస్‌ను ఘనంగా నిర్వహించాలని దీక్షాదివస్ వరంగల్ జిల్లా ఇంచార్జి, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజును వేడుకలా నిర్వహించుకోవ ◌ాలన్నారు. దీక్షదివస్ విజయవంతం కోసం వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో వరంగల్ లోని నాని గార్డెన్స్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రూ. 24 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

- శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీపై పోలీసుల దాడి..
- నలుగురు నిందితుల అరెస్ట్.. 120 కిలోల డ్రగ్స్ స్వాధీనం

అక్షరదర్బార్, యాదాద్రి: తెలంగాణలో భారీ ఎత్తున డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, రాచకొండ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌తో 120 కిలోల నిషేధిత ఎఫెడ్రిన్ మెఫెడ్రోన్ సింథటిక్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 24 కోట్లు ఉంటుందని భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. ఈ కేసులో నేతి కృష్ణారెడ్డి, ఫైజాన్ అహ్మద్ (ముంబై)తోపాటు డ్రైవర్ చెపురి సునీల్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అలాగే రెండు హ్యుందాయ్, వర్ణ కార్లతోపాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. అయితే వాసుదేవ చారి, భాను ప్రసాద్, సల్మాన్ షేక్ డోల (ముంబై), సత్యనారాయణ (కెమిస్ట్) తదితరులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలింపు చేపట్టినట్లు డీసీపీ చెప్పారు. సోమవారం గూడూరు టోల్ ప్లాజా వద్ద నిషేధిత ఎఫిడ్రిన్ మత్తు పదార్థాలను పోలీసులు తనిఖీల్లో భాగంగా భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈక్రమంలో శ్రీయాదాద్రి ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఈ డ్రగ్స్ తయారు చేసినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారంరాత్రి కంపెనీలో భారీ పోలీసు బలగాల మధ్య సోదాలు నిర్వహించారు.



# 25 మంది విద్యార్థులకు అస్వస్థత

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్
- నారాయణపేట జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, నారాయణపేట : నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరిగింది. మంగళవారం మధ్యాహ్న భోజనం తిని 25 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటల తర్వాత పలువురు విద్యార్థులు తీవ్రమైన కడుపునొప్పితో విలవిలలాడిపోయారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బందిపడ్డారు. గమనించిన పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. మాగనూరు పీహెచ్‌సీలో విద్యార్థులకు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మాగనూరులో ఫుడ్ పాయిజన్ జరగడం ఈ వారంలో ఇది మూడోసారి. దీనిపై స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విమానాశ్రయాన్ని పూర్తి చేస్తాం..


- పౌర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- సెంట్రల్ మినిస్టర్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ లో విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్లవచ్చని ఆయన చెప్పారు.



# మహదేవపూర్‌లో బట్టికొట్టు భాగోతం!

- మహదేవపూర్లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- ప్రభుత్వ భూముల్ని కబ్జా చేస్తున్న బడాబాబులు
- దర్గాగా రెండెకరాల భూమి కబ్జా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ యంత్రాంగం
- కబ్జా వాస్తమేనని ఒప్పుకుంటున్న అధికారులు
- చర్యలు తీసుకోవడంలో జాప్యం



ఆంధ్రప్రదేశ ప్రభుత్వము
ఫారము-5-ఎ

భూసేకరణ చట్టము, సెక్షన్ 6 క్రింద డ్రాఫ్టు డిక్లరేషన్

భూసేకరణ చట్టము సెక్షన్ (6) క్రింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ...మనదేమనగా క్రింది షెడ్యులులో నిర్దేశింపబడి, ఎ.7-37 కొలతలు ...దేవపూర్ గ్రామము మరియు మండలములో నెలకొని యుండి ...ది, కొంచెము ఎక్కువ లేక తక్కువ భూములు, ఒక ప్రజాప్రయోజనము ...అనగా, 'ఇందిరమ్మ' కార్యక్రమము III వదశ క్రింద, బలహీన వర్గముల... ...స్థలములు సమకూర్చుట కొరకు అవసరమై యున్నవి.

...మరియు (7) క్రింద, రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని చట్టము క్రింద ...విధులు నిర్వర్తించుటకు నియమించబడినాడు మరియు పైన తెలిపిన ...సేకరించుటకు ఉత్తర్వుగైకొనుటకు ఆదేశింపబడినాడు. చట్టము యొక్క ...(17) ఉపసెక్షన్లు (1)/(2) క్రింద, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు తదుపరి ...మనదేమనగా చట్టముయొక్క సెక్షన్ 9(1)లో తెలిపినట్టి నోటీసు ...పబడిన తేది నుండి (15)రోజుల సమయం గడిచినప్పుడు, ...యొక్క స్వాధీనముగైకొనబడవలయును. భూముల యొక్క ఒక ...రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని కార్యాలయములో ఉంచబడినది ...కార్యాలయపనివేళలో ఎప్పుడైనను తనిఖీచేసుకొనబడవచ్చును.

షెడ్యూల్

...: మహదేవ్‌పూర్, మండలము: మహదేవ్‌పూర్ జిల్లా: కరీంనగర్.


| ...భూమి & ...(పట్టా) ...భూమి ...ప్రభుత్వ | సర్వే నెం. | పట్టాదార్లు/ అనుభవదార్ల పేర్లు | స్వాధీనము క్రింద గల విస్తీర్ణం (ఎకరములలో) |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| ...పట్టా | 463 | పట్టాదారు/అనుభవదారు: ఖాజా హసన్ మోహిద్దీన్ తండ్రి:పకీర్ మహ్మద్ | 7-37 |
| | | మొత్తం | 7-37 |

సం/-
భూసేకరణ అధికారి &
రెవెన్యూ డివిజనల్ అధికారి
మంథని.

సం/-
జిల్లా కలెక్టర్
కరీంనగర్

2008 లో భూమిని కొనుగోలు చేసిన క్రమంలో పేపర్ లో ఇచ్చిన ప్రకటన

అక్షర దర్బార్, కాటారం : మహదేవపూర్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 463లో కొందరు అక్రమార్కులు రాజ్యమేలుతున్నారు. తమ పలుకుబడిని ఉపయోగించి ఇష్టం వచ్చినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి హల్చల్ చేస్తున్నారు. ఎవరైనా అడ్డొస్తేనా ఓ వర్గం లోని వ్యక్తులని ముందుంచి ఆ వ్యక్తులని బలి చేస్తున్నారు. మహదేవపూర్ అనేది గతంలో పాత తాలుకగా పిలువబడిన సబ్డివిజన్ కేంద్రం కాగా మహదేవపూర్, కాటారం, మహాముత్తారం,మల్హర్ మండలాల పాలనయంత్రాంగమనేది మహదేవపూర్లోనే కొనసాగింది. గిరిజన సహకార సంస్థ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, సీడిపీవో, ఎస్టీవో వంటి సబ్ డివిజన్ కార్యాలయాలు ఇప్పటికీ మహదేవపూర్లోనే కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారి వెంట ఎక్కడ



ANNEXURE - 1 - LAND FOR HUSE SITEK PATTAS - STATUS ( VACANT LAND)

| Name of the Constituency | Name of Mandal | Name of the village | Sy.No. | Land procured for house sites and is vacant now: Govt. | Ceiling surplus | Endowment | Private | Total | House sites pattas already distributed but plots not shown from Colmn.No.11) | House sies pattas not distributed and plots available for further distribution from column No.11 | House site patta distributed but the beneficiaries did not construct houses (from colmn.11) | Land acquired still under possession of original pattedar holder (Colmn No.11) | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | |
| Manthani | Mahadevpur | Mahadevpur | 463 | 0 | 0 | 0 | 0 | 0 | Yes | NIL | Nil | Nil | An extent of 7.37 acres of land acquired for providing house sites to weaker sections , out of which 1.06 acre has been allotted to KGBV school, 2.21 acres for Agril.Godown, Rythu Vedika, 0.20 gts SC corpn. land all buildings have come up a long back and an extent of 2.00 acres house plots made and distributed to weaker section people and remaining land to an exte... of 1.30 acres is under illegal encroachments |

TAHSILDAR, MAHA...PUR

ఎకరం 30 గుంటలు ఉన్నట్లు గా ధృవీకరించి ఇచ్చిన నోటీసు

ప్రభుత్వ భూములుంటే అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థల పేరుతో నిర్మాణాలు చేపట్టిన అపట్టి ప్రభుత్వాలు నేడు ప్రభుత్వ భూమే లేదంటూ ప్రైవేట్ భూములని అడుక్కుంటూ దిగజారడం విడ్డూరమనే చెప్పుకోవచ్చు.

### - బట్టికొట్టులో భాగోతం ఏంటంటే

మహదేవపూర్ లోని సర్వే నంబర్ 463 లో గల ప్రభుత్వ భూమిని 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస స్థలంలేని నిరుపేదల కోసం 7.35 ఎకరాల భూమిని కొనుగోలు చేసి కొందరి పేరున కేటాయించింది. దీంతో కొందరు నిరుపేదలు అక్కడ ఇళ్లు,గుడెసెలు నిర్మించుకొని నివసించసాగగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో అక్కడి నుండి మహదేవపూర్ కు చేరుకుని కిరాయి ఇళ్లల్లో జీవనాన్ని సాగిస్తున్నారు. అయితే ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండడంతో 1.06 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 2.21 ఎకరాలు అగ్రికల్చర్ గోడౌన్, రైతు వేదికలు, 20 గుంటలు ఎస్సీ కార్పోరేషన్ స్థలం, 2 ఎకరాలను డబుల్ బెడ్రూం ఇళ్లకు కేటాయించినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే మిగతా భూమిని మహదేవపూర్ కు చెందిన ఓ బడా బాబు దర్గాగా కబ్జాకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకు ని ప్రజావసరాల కోసం వినియోగించాల్సింది ఉండ గా ఆ బడాబాబు ప్రైవేట్ సైన్యం బెదిరించే బెదిరింపులకు రెవెన్యూ యంత్రాంగం భయపడుతున్నట్లు తెలుస్తోంది.

### - చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

నిరుపేద దళితులు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే క్షణాల్లో వాలే సంబంధిత రెవెన్యూ అధికారులు ఓ బడా బాబు దర్గాగా కబ్జా చేస్తున్న పట్టికోకుండా వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. కాగా 1.30 ఎకరాలు కొందరు వ్యక్తలచే కబ్జాకు గురయ్యిందని మహదేవపూర్లోని రెవెన్యూ కార్యాలయం నుంచి మెమోను సైతం ఇచ్చారు. ఇటీవల ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు మహదేవపూర్లో పర్యటనకు రాగా కొందరు వ్యక్తులు బట్టికొట్టులోని ప్రభుత్వ భూముల కబ్జాపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన మినిష్టర్ భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ భూములపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఆ వెనువెంటనే రెస్పాండైన అడిషనల్ కలెక్టర్ లిఖిత పూర్వకంగా వివరాలు అందించాలని మెమో జారీ చేసినట్లు సమాచారం. ఇది జరిగి నెలలు గడుస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాదారులు ఎంచక్కా నిర్మాణాలు చేపడుతుండగా రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### - కబ్జాకు గురైంది వాస్తవమే..

**- డిప్యూటి తహసీల్దార్ కృష్ణ**

బట్టికొట్టులో ఉన్న 3 గుంటలు తక్కువ రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురయ్యింది వాస్తవమే. దీనిపై అడిషనల్ కలెక్టర్ నుంచి మెమో సైతం మాకు వచ్చింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో అధికారులమంతా నిమగ్నమై ఉండడంతో కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యమైంది. త్వరలోనే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటాం.

## అభాగ్యుడికి అండగా శంకరాంపల్లి



అక్షర దర్బార్, కాటారం : చావుతో పోరాడుతున్న యువకుడికి ఊరు ఏకమయ్యింది.మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ పిలుపుతో మిత్రబృందం స్పందించింది. వైద్యం చేయించుకోలేని దీనస్థితిలో ఉన్న శంకరాంపల్లి యువత చలించింది.వెరసి ఓ నిరుపేద యువకుడి అనారోగ్యానికి ఆర్థిక సాయం అందింది. వివరాల్లోకి వెళ్తే కాటారం మండలంలోని శంకరాంపల్లి గ్రామానికి చెందిన బీస్కుల రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ దృష్టికి వెళ్లింది.వైద్యం చేయించుకోవడానికి కనీస డబ్బులేవని స్పందించిన రమేవ్ దీనస్థితిపై ఆదుకోవాలంటూ మాజీ సర్పంచ్ అశోక్ వాట్సాప్ స్టేటస్ పెట్టాడు.వెంటనే స్పందించిన మిత్రబృందం, శంకరాంపల్లి యూత్ సభ్యులు గంటల్లోనే రూ.12వేలు పోగుచేసి మాజీ సర్పంచ్ చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## ఓపెన్ కాస్ట్ దాష్టీకం నుంచి రక్షించండి

- * జెన్కో భూ నిర్వాసితుల వేడుకోలు
- * పొల్యూషన్ కంట్రోల్ అధికారికి వినతి

అక్షరదర్బార్, కాటారం : తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి వెలువడుతున్న వాయు కాలుష్యం నుండి రక్షించాలని కాపురం గ్రామ భూ నిర్వాసితుల హక్కుల సాధన కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి కోరారు. మంగళవారం హైదరాబాద్లో గల వాయు కాలుష్య నియంత్రణ మండలిలోని అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ కోసమని జెన్కో సంస్థ తమ భూములని తీసుకుందని డేంజర్ జోన్ పరిధిలో ఉన్నామంటూ నివాసముంటున్న ఇళ్లను సర్వే చేసి నంబర్లు సైతం వేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఓపెన్ కాస్ట్ ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా సురక్షిత ప్రాంతాలకు మమ్మల్ని తరలించడం లేదని తద్వారా ఓపెన్ కాస్ట్ నుండి వెలువడే వాయు కాలుష్యం పిల్చుకోవడం




ఫిర్యాదు చేసిన కేసారపు రవి

వల్ల తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాపురం భూ నిర్వాసిత హక్కుల సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి తాండ్ర సంతోష్, కమిటీ సభ్యుడు కొమ్ము సమ్మయ్య పాల్గొన్నారు.



కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీ..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం గణపురం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వే ఆన్లైన్ ప్రక్రియ, ధరణి పెండింగ్ దరఖాస్తులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డేటా ఎంట్రీ సమయంలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పెండింగ్ దరఖాస్తులని త్వరితగతిన పూర్తి చేయడానికి డేటా ఎంట్రీలో వేగాన్ని పెంచాలన్నారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి , తహసీల్దార్ సత్య నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, దుగ్గొండి: ప్రజారంజక పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని పనులను ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, కలెక్టర్ సత్య శారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హామీలన్నీ నెరవేరుస్తామన్నారు.

## కంపెనీ లెవెల్ చెస్, క్యారం పోటీలు ప్రారంభం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ లెవెల్ చెస్, క్యారం క్రీడా పోటీలను మంగళవారం భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా కలిగి ఉంటారని అన్నారు.

## బుగులోని జాతర మిగులు బడ్జెట్ రూ.3.50లక్షల

అక్షర దర్బార్,రేగొండ : బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర హుండీ ఆదాయం, జాతర ఆదాయం మొత్తం ప్రతి ఏటా జాతర ఖర్చులు పోను ఒక్క రూపాయి కూడా ఆదాయం మిగిలేది కాదని, చరిత్రలో తొలిసారిగా అన్ని ఖర్చులు పోను రూ.3.50 లక్షల మిగులు బడ్జెట్ ఉందని జాతర చైర్మన్ రొంటాల వెంకట స్వామి తెలిపారు. మొత్తం రూ.12 లక్షలు రాగా ఖర్చులు, దేవాదాయ శాఖ కాంట్రిబ్యూషన్ చెల్లింపు రూ.1,90లక్షలు పోగా ఇంకా రూ. 3.50లక్షలు మిగిలాయని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, డైరెక్టర్లకు, నాయకులకు, ప్రజలకు చైర్మన్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రపంచంలోనే మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుంచి రక్షించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి అధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం బండి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు భారత భూమిపై ఉన్న ప్రతి జీవి, నిర్జీవికి రక్షణ, స్వేచ్ఛ, సమాన హక్కులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వార కల్పించారని తెలిపారు. ఇలాంటి మానవీయ రాజ్యాంగాన్ని మనువాద శక్తులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు కంకణాల సంతోష్, డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, న్యాయవాది దండు మోహన్, రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మిద్దెపాక ఎల్లయ్య, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ వరంగల్ కన్వీనర్ పనికల శ్రీనివాస్, మాలమహానాడు నాయకుడు మన్నె బాబూరావు, సాదు కుమారస్వామి, పొనుగంటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఘనమైనది

**బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్**

అక్షర దర్బార్, నర్సంపేట: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఘనమైనదని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం బాలాజీ టెక్నో స్కూల్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ కల్పించేందుకు మన పెద్దలు రూపొందించిన రక్షణ కవచమే ఈ రాజ్యాంగమన్నారు. కార్యక్రమంలో ఎం.డి. రియాజుద్దీన్, వేణు కుమార్, క్రాంతి కుమార్, అనిల్, సతీష్ పాల్గొన్నారు.



బాలాజీ స్కూల్లో..

## శాయంపేటలో..

అక్షర దర్బార్, శాయంపేట : 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాయంపేట మండలం కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ప్రముఖ జర్నలిస్ట్ అంకేశ్వరపు ఐలయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ లేకుంటే దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు స్వేచ్ఛగా సమానత్వంతో జీవించేవారు కాదని అన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పరకాలలో..



శాయంపేటలో..

## పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని ఒకటో వార్డు సివిఎస్ఐ ఏరియాలో స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడికొండ శ్రీను, బండారి సుగుణాకర్, అడ్వకేట్. బొచ్చు జయాకర్ జాన్సన్, బొచ్చు జితేందర్ పాల్గొన్నారు.

# ఏడుగురు గంజాయి విక్రయదారుల అరెస్టు

- **బైక్, 1.54 కిలోల ఎండు గంజాయి స్వాధీనం**

అక్షర దర్బార్, మల్హర్/నర్సంపేట : ప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముతున్న మండలంలోని కొయ్యూరు, కొండంపేట,ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన 7 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేశ్ తెలిపారు. మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో అక్రమంగా గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కొయ్యూర్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించి పలువురిని పట్టుకున్నట్లుగా తెలిపారు. విక్రయిస్తున్న వారివద్ద నుంచి 1.54 కిలోల ఎండు గంజాయి, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ హరి, రఘు, సుధాకర్, సాగర్, నరేష్, మురళి, సురేష్, హోంగార్డు మల్లేష్ పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఇద్దరు అరెస్టు

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నర్సంపేట టౌన్ సిఐ డి రమణ మూర్తి మంగళవారం తెలిపారు.వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన పుల్లూరి రాజేష్, గొట్టుల నవీన్ ఇద్దరు చిన్న నాటి నుండి స్నేహితులు. హైదరాబాదులో గంజాయి కొనుగోలు చేసి ఖానాపురం వస్తుండగా నర్సంపేట లోని మహబూబాబాద్ రోడ్ లో పోలీసులకు పట్టుపడ్డారు. వీరి నుంచి 440 గ్రాముల ఎండు గంజాయి, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిని రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. కేసు లో ప్రతిభ కనబరిచిన నర్సంపేట టౌన్ సీఐ రమణ మూర్తి, ఎస్సెలు రవి కుమార్, అరుణ్, సిబ్బంది బాబు,. రవి,రమేష్,నాగరాజు,మాన్ సింగ్, రవీందర్, మరియు ఇతర సిబ్బందిని సీపీ డిసీపీలు అభినందించారు.




నిందితుల వివరాలను తెలుపుతున్న సీఐ నాగార్జున రావు

# నేరాల కట్టడికి శ్రమించాలి

- **శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించను**
- **వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**
- **పరకాల ఏసీపీ కార్యాలయంలో తనిఖీ**

అక్షర దర్బార్, పరకాల : శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసీపీ కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసీపీ అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై కమిషనర్ ఆరా తీశారు. ప్రతి పోలీస్ స్టేషన్తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు అధికారులు చొరవ చూపించాలని అన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

సీపీ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఏసిపి కిషోర్‌కుమార్, పరకాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్.ఐలు రమేష్, శివకృష్ణ, అశోక్, ప్రమోద్ కుమార్, పరమేశ్, యం.డి యాకూబ్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన భవనాలకు శంకుస్థాపన

**హాజరైనఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

అక్షర దర్బార్,కేసముద్రం : మండలంలోని విలేజ్ కేసముద్రం,పెనుగొండ గ్రామాలలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ నూతన పంచాయతీ,అంగన్వాడీ భవనాలకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా రూ.32 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ భవనాలకు నాణ్యత లోపం లేకుండా గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి భవనాల నిర్మాణాలకు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు దస్రు నాయక్,బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, కట్టయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు...



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## 'శివాని'లో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్సీలు సారయ్య, నర్సారెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : మారుతున్న కాలానుకనుగుణంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం లక్నేపల్లి శివానీ పబ్లిక్ స్కూల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎమ్మెల్సీ



మాట్లాడుతన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ విషయాలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలని వెలికి తీయవచ్చని అన్నారు. మరో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్రీయ విషయాలపైన ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



ఎగ్జిబిట్ ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దొంతి

దేవి, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపీఓ గోవిందరాజన్, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంకా సిద్ధాంత్ దాతృత్వం అభినందనీయం

- డీఈవో అంద్రు రవీందర్ రెడ్డి
- విద్యార్థులకు అల్పాహారం కోసం ఆర్థిక సాయం అందజేసిన ఎన్నారై

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మండలంలోని మాధవాపురం హైస్కూల్లో పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం కోసం నాలుగు నెలలకు సరిపోను రూ.15 వేల చెక్కును అందజేసిన దాత ఎన్నారై సంకా సిద్ధాంత్ డీఈవో అంద్రు రవీందర్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ పుస్తక పంపిణీ, జామెట్రీ బాక్స్, పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు మూడు నెలలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ స్పెషల్ క్లాస్ లను సద్వినియోగం చేసుకోవానలి కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సంకా బద్రి నారాయణ, జిల్లా సైన్స్ అధికారి బి.అప్పారావు, హెచ్ఎం సంఘం అధ్యక్షుడు లచ్చిరాం నాయక్, ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబురెడ్డి, కాపరబోయిన సుజాత, సౌభాగ్య, హైమావతి, వీరన్న, మమత, పాఠశాల కమిటీ సభ్యులు వీరలక్ష్మి, కామాక్ష్మి శైలజ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆల్ ఇన్ వన్ అందజేస్తున్న ఎన్నారై సిద్దాంత్



మాట్లాడుతన్న మోటివేషన్ స్పీకర్ రమేష్

# లక్ష్యసాధనకు పట్టుదలతో శ్రమించాలి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : విద్యార్థులు బంగారు భవిష్యత్ కోసం కష్టపడి చదువుకోవాలని మోటివేషనల్ స్పీకర్ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సూరారం జెడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులుకు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకునిరావాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# గుడుంబా విక్రయదారుడిపై పీడీయాక్ట్..

అక్షర్ దర్బార్, పరకాల : పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ (50)పై పీడీయాక్ట్ నమోదైంది. తరుచూ గుడుంబా విక్రయిస్తున్న మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ పై 6 కేసులు, అతడి భార్యపై 4 కేసులు నమోదైనప్పటికి ఇంకా గుడుంబా వ్యాపారం చేస్తూ ఎంతోమంది జీవితాలు నాశనం అయ్యేందుకు కారణం అవుతున్నందున వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్ర



నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

మంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ, ఎస్సై జ్యోతి, సిబ్బంది ఉన్నారు.

## మాజీ సర్పంచ్ కు పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం పోచారం మాజీ సర్పంచ్ పెండ్లి బాపురెడ్డి తల్లి శాంతమ్మ ఇటీవల మృతి చెందడంతో పరకాల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ మంగళవారం శాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు పోచారం ఎంపీటీసీ కోరే రమేష్, కామరెడ్డి పల్లి సర్పంచ్ బోర్ర రాజయ్య, అలియాబాద్ ఉప సర్పంచ్ డైక శ్రీనివాస్ రావు ఉన్నారు.



# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం

అక్షర దర్బార్, నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎఫ్టీయూ న్యూ అనుబంధం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడెం మల్లేశం మాట్లాడుతూ.. హమాలీ, ఇతర కార్మికుల కూలీ రేట్ల ఒప్పందం ఈనెల 21తో ముగుస్తున్నందున, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా హమాలీల, కార్మికుల కూలీ రేట్లను 50 శాతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రుద్రారపు ఎల్లన్న జిల్లా నాయకులు, రొట్టె శ్రీను, చందర్, బొల్లి శ్రీనివాస్, గడ్డం




నినాదాలు చేస్తున్న ఏఐఎఫ్టీయూ న్యూ నాయకులు

శ్రీనివాస్, పోషాలు, లింగన్న, లక్ష్మన్న, మెరుగు జనార్ధన్, బొల్లెన రమేష్, గాదం రవి, బాస రాజేందర్, కొలిపాక మొగిలి, ఈర్ల రాజు, రవి, చిరంజీవి, గణేష్, , గుగులోతు రవి, వీరన్న, జూల రాజు, మొగిలి, రాములు దేవేందర్ శివ సాంబయ్య రాజు రమేష్ శ్రీను,బద్రు, పరమేష్, లింగన్న, కిషన్, రమేష్, భాస్కర్, భద్రయ్య, ఐలన్న, రవి, రంజిత్, కుమార్, లచ్చి బాబు, రాజు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఫాం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

అక్షర దర్బార్, పరకాల: నడికూడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో పౌల్ట్రీ ఫాం పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పరకాల మండలం లక్ష్మీపురంలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.



# పెట్రోలింగ్ లో పోలీసుల కంటపడ్డ విద్యార్థులు

## - పాఠశాల యజమాన్యానికి, తల్లిదండ్రులకు అప్పగింత

అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మొగుళ్ళపల్లి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో హన్మకొండ జిల్లా పరకాలలో విద్యనభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుంచి తప్పించుకుని వచ్చి వారి కంటపడ్డారు. పోలీసుల వారిని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వివరాలు అడగగా.. తమ పేర్లు చెక్క శ్రీచరణ్, సాత్విక్ అని, పరకాలలోని శారదా విద్యాలయంలో 9, 10వ తరగతి చదువుతున్నామని ఆ విద్యార్థులు తెలిపారు. దీంతో మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్ పాఠశాల యజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించి వారికి విద్యార్థులను అప్పగించారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు.



విద్యార్థులను అప్పగిస్తున్న ఎస్సై అశోక్

మంగళవారం
26.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



- ఏండ్ల తరబడి డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఓ విభాగం సిబ్బంది
- యథేచ్ఛగా సింగరేణి భూముల ఆక్రమణ... రూ.కోట్ల భూములు అన్యాక్రాంతం
- మూడు నెలల కంటే ఎక్కువ సమయం కొనసాగించడం సంస్థ నిబంధనలకు విరుద్ధం
- అయినా డిప్యూటేషన్ పై సంవత్సరాలుగా ఒకేచోట కొనసాగుతున్న వైనం
- భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిబంధనలు బేఖాతర్

# తిష్ట వేశారు!

**అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**

సింగరేణి సంస్థలో పర్చేస్ ఫైనాన్స్, ఎస్టేట్, తదితర ముఖ్యమైన విభాగాలలో మూడేళ్లు ఒకే చోట పని చేసిన వారిని బదిలీ చేయాలని, అవసరం మేరకు మాత్రమే డిప్యూటేషన్లు ఇవ్వాలని సింగరేణి సంస్థ నిబంధనలు ఉన్నాయి. ఇందుకు విరుద్ధంగా ఒకే విభాగంలో కొందరిని ఒకే చోట సంవత్సరాల తరబడి డిప్యూటేషన్ కొనసాగిస్తూ సంస్థ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సంస్థ నిబంధనలు భూపాలపల్లి సింగరేణి ఏరియాలో ఏమాత్రం అమలు కావడం లేదు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ భూపాలపల్లి ఏరియాలోని భూముల పరిరక్షణ విభాగంలో సంవత్సరాల తరబడి పలువురు సిబ్బంది ఒకే చోట డిప్యూటేషన్ పై కొనసాగడం పలు అనుమానాలకు తావిస్తుంది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రధాన వాణిజ్య కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ మీదుగా కేటీకే ఓసిపి-2 రోడ్డు జంక్షన్ వరకు సింగరేణి సంస్థ రోడ్డుకు ఇరువైపులా ఉన్న సింగరేణి భూమిని పలువురు పెద్ద ఎత్తున ఆక్రమించుకొని భవనాలను కొంత భాగము సింగరేణి భూమిలోనే నిర్మించుకొని ఏటా లక్షలాది రూపాయలకు దర్జాగా అద్దెకిస్తున్నారు. ఇంత బహిరంగంగా భూ ఆక్రమణలు జరుగుతున్న భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి సంబంధిత విభాగంలోని కొందరు అధికారులు, ఇబ్బంది విలువైన సింగరేణి భూ అక్రమణలను ఏ మాత్రం పట్టించుకోకుండా మిన్నకుండి పోతున్నారని ఆరోపణలు సర్వత్రా సింగరేణి కార్మిక వర్గం నుంచి వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 వ గని, భాస్కర్ గడ్డ సమీపంలో, జిల్లా కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో, కేటీకే8 వ గని రహదారి సమీపంలో, కృష్ణ కాలనీ ఏరియాలో సింగరేణి భూమి పెద్ద ఎత్తున సింగరేణి సంస్థ భూమి ఆక్రమణలకు భూపాలపల్లి ఏరియా ఆవిర్భావం నుంచి పనిచేసే రిటైర్డ్ అయిన సింగరేణి కార్మికులు, అదేవిధంగా ప్రస్తుతం పనిచేస్తున్న పలువురు సీనియర్ సింగరేణి కార్మికులు చెప్తున్నారు . ఇంత జరుగుతున్న సంబంధిత విభాగ అధికారులు, సిబ్బంది ఏమి పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై గత మూడు రోజులుగా 'అక్షరదర్బార్' పత్రికలో ఫోటోలతో సహా భూ అక్రమణలను జరిగిన విషయమై వరుస కథనాలు వస్తున్న విషయము పాఠక లోకానికి విదితేమే

## గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన అధికారిది ఇప్పుడూ అదే హవా

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ పరిరక్షణ విభాగంలో పనిచేస్తున్న ఓ అధికారి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉత్తర తెలంగాణకు చెందిన ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి ద్వారా పోస్టింగ్ ఇప్పించుకొని ఆ ప్రభుత్వంలో భూపాలపల్లి ఏరియాలో హవా కొనసాగించిన సదరు అధికారి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ విభాగంలో అతనే హవా కొనసాగిస్తూ భూ ఆక్రమణ దారులకు వత్తాసు పలుకుతున్నట్లు సమాచారం ఈ విషయమై భూపాలపల్లి ఏరియాలోని జిఎం కార్యాలయ ఆయా విభాగాలలో పనిచేస్తున్న సిబ్బందిలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతుంది. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఈ అధికారి ఆ ప్రభుత్వంలోని ముఖ్య ప్రజాప్రతికి దగ్గర కావడంతో పై అధికారులు అప్పట్లో ఈ అధికారి ఆక్రమణదారులకు వత్తాసు పలికే విషయం తెలిసిన మిన్న కుండి పోయారనే అనే చర్చ కొనసాగుతుంది.

### - ఎలా పాతుక పోయారంటే..

భూపాలపల్లి ఏరియాలోని భూముల వ్యవహారం చూసే ఓ విభాగంలో ముగ్గురు సిబ్బంది కొన్ని సంవత్సరాల క్రితం కేఎల్పి నుండి డిప్యూటేషన్ పై భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయ సంబంధిత విభాగంలో అప్పటికే కొన్ని ఏండ్లు గా పనిచేశారు.ఈ క్రమంలోనే సంబంధిత పరీక్ష రాసి ఆ విభాగంలోనే ఎంపికయ్యారు ఎంపికైన తర్వాత సింగరేణి యాజమాన్యం ఏరియాలోని కేటీకే ఓసిపి-2 వ గనిలో పోస్టింగ్ ఇచ్చింది, కొద్ది నెలలు అక్కడ పనిచేసిన అనంతరం మళ్లీ తిరిగి వీరు భూపాలపల్లి ఏరియా జిఎం కార్యాలయ భూముల వ్యవహారం చూస్తే విభాగానికి డిప్యూటేషన్ పై వచ్చి ఇక్కడే ఏళ్ల తరబడి పని చేస్తూ తిష్ట వేశారు. ఇలా ముఖ్యమైన విభాగాలలో ఇలా సంవత్సరాల తరబడి ఒకే చోట పని చేయడం సంస్థ నిబంధనలకు విరుద్ధం. పైగా వీరు డిప్యూటేషన్ పై పని చేస్తున్నారు. వీరి ముగ్గురిని సంబంధిత విభాగంలో ఏళ్ల తరబడి ఉంచడం పరీక్ష రాసి అ విభాగంలో పోస్టు పొందిన తర్వాత గనులలో పని చేస్తున్న వారిని తిరిగి జీఎం కార్యాలయ సంబంధిత విభాగానికి డిప్యూటేషన్ పై తీసుకురావడంలో కొందరు అధికారులు ముఖ్య భూమిక పోషించినట్లు తెలుస్తుంది. దీంతో ఇంకేముంది భూపాలపల్లి ఏరియాలో సింగరేణి భూ ఆక్రమణలు జోరుగా కొనసాగుతున్నాయి. రూ.కోట్ల విలువ చేసే సింగరేణి భూమి అన్యకాంతం అవుతూనే ఉంది. ఇందుకు సింగరేణి సంస్థ హద్దు రాళ్లను దాటి యదేచ్ఛగా సింగరేణి భూమి అన్యకాంతమైన పట్టించుకోవడం లేదంటే భూ ఆక్రమణదారులతో సంబంధిత విభాగంలోని కొందరు అధికారులు, సిబ్బంది గతంలో ఇప్పుడు పనిచేస్తున్న వారు ఎలా ములాఖాత్ అవుతూ వస్తున్నారో ఇట్లే తెలిసిపోతుంది. మిలాఖాత్ కాకుంటే ఈ అక్రమ కట్టడాలను తొలగించేవారు కదా అని సింగరేణి కార్మిక వర్గంలో చర్చోప చర్చ జరుగుతుంది. అక్రమ కట్టడాలను తొలగించడం లేదంటేనే భూ ఆక్రమణదారులతో ముమ్మాటికీ చేతులు కలిపారనే అనే విషయము చాలా స్పష్టంగా తెలిసిపోతూనే ఉందని కార్మికులు స్పష్టం చేస్తున్నారు

### సింగరేణి ఉన్నతాధికారుల ఆరా

భూపాలపల్లి సింగరేణి ఏరియాలో అసలు ఏం జరుగుతుందనే విషయమై సింగరేణి ఉన్నతాధికారులు సైతం తమదైన శైలిలో ఆరా తీస్తున్నట్లు సమాచారం. పూర్తిస్థాయి నివేదికలు ఏరియా స్థాయి అధికారులు నివేదించిన తర్వాతనే ఈ భూ అక్రమణల వ్యవహారం పై సింగరేణి ఉన్నతాధికారులు రంగంలోకి దిగి సంస్థాపరమైన చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం.

## నిస్తేజంగా సింగరేణి విజిలెన్స్ విభాగం

ఒకప్పుడు సింగరేణిలో ఏదైనా అవినీతి అక్రమాలు చేయాలంటే సింగరేణి అధికారులు, సిబ్బంది వణికిపోయేవారు. ఇప్పుడు సింగరేణి విజిలెన్స్ విభాగం నిస్తేజంగాన్ని మిగిలిపోయిందనే ఆరోపణలు సింగరేణి కార్మిక వర్గం నుంచి వినిపిస్తున్నాయి. ఇంత బహిరంగంగా భూపాలపల్లిలో సింగరేణి సంస్థకు చెందిన కోట్లాది రూపాయల విలువచేసే సింగరేణి భూమి అన్యాక్రాంతమై పక్క భవనాలు నిర్మించుకున్నప్పటికీ సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పోలీస్ ఇంటలిజెన్స్ అధికారులు ఈ భూ ఆక్రమణలు ఏ మేరకు జరిగాయి. ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంది. తదితర కోణాలలో వాస్తవ విషయాలను తెలుసుకొని తమ పై అధికారులకు సమగ్రంగా రిపోర్టు చేసినట్లు సమాచారం.



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న డీఎస్పీ

# బొగ్గు, ఇసుక లారీలపై డీఎస్పీ ఫోకస్

- కాటారంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష
- ఫలిస్తున్న 'అక్షరదర్బార్' కథనాలు
- వివిధ అంశాలను సమీక్షిస్తున్న అధికారులు

అక్షర దర్బార్, కాటారం : బొగ్గు, ఇసుక లారీలు ఓవర్ లోడ్ తో పాటు అధిక వేగంతో నడుస్తుండగా తాడిచర్ల ,మహదేవపూర్ మండలాల నుండి ప్రధాన రహదారులు ఛిద్రమవుతున్నాయి. ఓవర్ లోడ్ తో పాటు మితిమీరిన వేగంతో ఇష్టారాజ్యంగా డ్రైవర్లు నడపుతున్న తీరుపై గత కొద్ది రోజుల నుంచి 'అక్షరదర్బార్'లో వరుస కథనాలు వెలువడుతున్న తీరుపై అధికారులు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బొగ్గు లారీల ఓవర్ లోడ్ పై స్పందించిన కలెక్టర్ రాహుల్ శర్మ ఈనెల 13వ తేదీన భూపాలపల్లిలో అన్నిశాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఓవర్ లోడ్ ను సహించేదని లేదని తేల్చిచెప్పారు. దీంతో తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు రవాణా పాసింగ్ తోనే నడుస్తుండడం గమనార్హం. కాగా ఇసుక క్వారీల నుండి వెళ్తున్న లారీలు ఓవర్ లోడ్ తో పాటు జీరో దందా, అతివేగంతో నడుపుతూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న తీరుపైనా 'అక్షరదర్బార్' లో సోమవారం కథనం వెలువడిన విషయం విధితమే.

### - డీఎస్పీ సమీక్ష

తాడిచర్ల, మహదేవపూర్ మండలం నుండి నిత్యం వందల సంఖ్యలో బొగ్గు, ఇసుక లారీలు అధిక లోడ్, ఓవర్ స్పీడ్తో వెళ్తున్న ఘటనలను 'అక్షరదర్బార్' పత్రికలో ప్రచురితమైన కథనాలపై అధికారులు స్పందిస్తున్నారు. మంగళవారం కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ, ఎంవీఐ, టీజీఎండీసీ, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవపూర్, కాటారం మండలాల పరిధిలో గల ఆక్సిడెంట్ల స్పాట్ లని గుర్తించి వాటి నివారణలపై చర్చించుకున్నారు. అలాగే బొగ్గు, ఇసుక లారీల పార్కింగ్ స్థలాలపై గుర్తించి విధివిధానాలను రూపొందించుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఓవర్ లోడ్ ను సహించేది లేదని, దాని నివారణకై పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందేనంటూ డీఎస్పీ సూచించినట్లు సమాచారం. ఏదేమైనా 'అక్షరదర్బార్' ప్రచురితమైన వరుస కథనాలు ఫలితమిచ్చేలా అధికారులు సమీక్షిస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అడిషినల్ కలెక్టర్ తనిఖీ

అక్షర దర్బార్ శాయంపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాయంపేట మండలంలోని పెద్దకోడేపాక మరియు జోగంపల్లి లో ఉన్న కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులను దాన్యం 17 తేమశాతం ఉండేటట్లు చూడాలని ధాన్యం సెంటర్లో పోయేక ముందు అక్కడే ఆరబెట్టి తుర్పార బట్టి తేవాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కాల్వ సత్య నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు